



'జిఎస్‌టి 2.0'పై అవగాహన



ప్రజాశక్తి-కందుకూరు: జీవిత ,ఆరోగ్య బీమాకు సంబంధించిన ప్రీమియంలపై జీఎస్టీ ని రద్దు చేయడం వల్ల ఎక్కువమంది ప్రజలు జీవిత బీమా పాలసీలు తీసుకుని తమ జీవితాలను పదిలంగా ఉంచుకునే అవకాశాలకు మార్గం సుగమనమైందని టిఆర్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. మంగళవారం కళాశాలలో సూపర్ జీఎస్టీ 2.0పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావుగారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. హజ రత్తయ్య, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చుండూరి బాబురావు, అర్థశాస్త్ర అధ్యాపకులు ఎం. మాల కొండయ్య పాల్గొని, జీఎస్టీ పై సమగ్ర సమాచారాన్ని విద్యార్థులకు అందించారు.

ఉలవపాడు :స్థానిక జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జిఎస్టి 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం నిర్వహించారు. భాగంగా వాణిజ్య శాస్త్ర విభాగం ఎస్ హరిత, అర్థశాస్త్ర విభాగం డాక్టర్ ఎం బాబురావు పాల్గొని మాట్లాడారు.

ఉచిత 'ఇసుక'

రియల్ వ్యాపారులకు పండుగ..!

కొండలను తలపిస్తోన్న నిల్వలు -వేలాది టన్నుల తరలింపులు

"వైసిపి ప్రభుత్వం ఇసుక.. గ్రావెల్..రేషన్ బియ్యం.. గంజాయి...ఎర్ర చందనం..అంతా అక్రమ రవాణే" తాము వస్తే ఇలా ఉండదు" అంటూ ఊదరకొట్టిన కూటమి ప్రభుత్వంలో అధికారపార్టీకి చెందిన కొందరు తామేమి తక్కువ కాదంటూ రెచ్చిపోతున్నారు... ఇసుక రీచ్‌లను కొద్ది రోజులు నిలుపుదల చేయాలని చెప్పినా అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిపోతూనే ఉంది.. పేదలకు ఒక్క ట్రాక్టర్ ఇసుక కావాలంటే నానా ఇబ్బందులు పడుతోన్న చోట, అక్రమంగా టిప్పర్లలో ఇసుక తరలిపోతూనే ఉంది.ఇప్పటికే రీచ్‌లో కొంత, డంపింగ్ యార్డ్‌లో కొంత సరిహద్దులు దాటి చెన్నయ్, బెంగుళూరు తరలిపోతూనే ఉన్నాయని తెలుస్తోంది.. పేద, మధ్య తరగతి ప్రజల గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాన్ని నీరుగార్చుతున్నారు.. రియల్ ఏస్టేట్ వ్యాపారులను ఇసుకతో పండుగ చేసుకుంటున్నారు.. వందలాది టిప్పర్లతో వేలాది టన్నులు డంపింగ్ చేయడంతోపాటు, ప్లాట్స్ లెవల్ చేస్తున్నారు..ఒక టిప్పరుకు నానా ఇబ్బందులు పడ్డ రియల్ ఏస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ విధానంతో ఇసుకను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తున్నారు..



జాతీయ రహదారి పక్క రియల్ వ్యాపారుల ఇసుక కొండలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :వైసిపి ప్రభుత్వం 2019-24 మధ్య కాలంలో ఇసుక విధానం కారణంగా ఇసుక బంగారంగా మారింది..భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక ఇబ్బందులు పడ్డారు. ప్రజల్లో ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత తెచ్చుకున్న విషయం తెలిసిందే. అప్పట్లో ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు తమ ప్రభుత్వ అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక ఇస్తామని ప్రకటించారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక పథకం ప్రవేశపెట్టారు. పేరుకే ఉచితం అయినప్పటికీ కొంత నగదు తగ్గింది. ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. జిల్లాలో తొలినాళ్లలో నాలుగు రీచ్‌లకు ఇసుక టెండర్లు జరిగాయి. కోవూరు నియోజకవర్గం మినగల్లు, పల్లెపాడు, ఆత్మకూరు నియోజకవర్గం పడమటి కంభం పాడు, సర్వేపల్లి నియోజవర్గం విరువూరు రీచ్‌లకు టెండర్లు పిలిచారు. జిల్లాలోని నాలుగు రీచ్‌లకు ఒపెన్ టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే. ఇందుకోసం అప్పట్లో అధికారపార్టీ నేతలు పోటీపడ్డారు. . మొత్తం 21 మంది 43 దరఖాస్తులు చేశారు. టిడిపి నేతలు ఆశించిన నేతలు టెండర్లు రాలేదు. బయట వ్యక్తులకు రావడంతో దీనిని వివాదం చేశారు. అధికారపార్టీనేతల ఒత్తిడి మేరకు ఇసుక టెండర్లు రద్దు చేయాలని కమిటీ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక ప్రవేశపెట్టింది. డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసి, అక్కడ నుంచి కావాల్సివారు తీసుకెళ్లేలా చేశారు. ఇందుకోసం ఆధార్‌కార్డులు ప్రవేశపెట్టారు. సామాన్యుడు ఒక్క ట్రాక్టర్ కావాలంటే గగనంగా ఉన్న సమయంలో అధికారపార్టీ నేతలు ట్రాక్టర్ల ద్వార పెద్ద ఎత్తున అక్రమ రవాణా సాగిపోయింది. గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక రీచ్‌ల్లో ఇసుక తీయొద్దని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. డంపింగ్ యార్డ్ నుంచి పెద్ద ఎత్తున ఇసుక ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాలను తరలిపోతోంది. చెన్నయ్, బెంగుళూరును నిత్యం ఇసుక టిప్పర్లు క్యూ కడుతున్నాయి. పట్టించుకునే వారు లేకపోవడం, అధికారపార్టీ నేతల అండదండలు ఉండడంతో సాగిపోతున్నాయి..



ఇసుకతోనే లెవలింగ్ చేసిన దృశ్యం

రియల్ వ్యాపారులకు పండుగ..!

ఉచిత ఇసుక రియల్ ఏస్టేట్ వ్యాపారులకు పండుగలా మారిపోయింది. నెల్లూరు నగరం వేగంగా అభివృద్ధి చెందుతుం డడంతో అపార్ట్‌మెంట్ నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. నగర శివారు ప్రాంతాల్లో గృహసముదాయాలు, ప్లాట్స్ లెవలింగ్ జరుగుతోంది. ఒకప్పుడు ఖాళీ ప్లాట్లు లెవలింగ్ కోసం గ్రావెల్ పై ఆధారపడేవారు. టిప్పర్ రూ.3 వేల నుంచి రూ.5 వేలకు ఖర్చు పెట్టేవారు. గతంలో భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక దొరకని పరిస్థితులుండేవి. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానం రావడంతో ఇసుకను రియల్ ఏస్టేట్ వ్యాపారులు విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నారు. నగర శివారు ప్రాంతాల్లో ఉంటే ప్లాట్స్‌ను వందలాది టిప్పర్లతో లెవలింగ్ చేసుకుంటున్నారు. జాతీయ రహదారి పక్కన ఓ హోటల్, భవన నిర్మాణానికి అవసరమైన వేలాది టన్నుల ఇసుక డంపింగ్ చేసుకున్నారు. రెండు సంవత్సరాలకు సరిపడ ఇసుక నిల్వలు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఇదే తరహాలో జిల్లాలోని అనేక ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్‌లు దర్శనమిస్తున్నాయి. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మైనింగ్, రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా అదికారపార్టీ నేతల ప్రోత్సాహంతో ఇసుక కొండలనే సృష్టిస్తున్నారు. సామాన్యుడు ఇంటి నిర్మాణం కోసం ఒక ట్రాక్టర్ ఇసుక కోసం నానా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక విధానం రియల్ ఏస్టేట్ వ్యాపారులకు కాసులు కురిపిస్తున్నాయి..

ఆర్‌టిసి ప్రయివేటీకరణను అడ్డుకుంటాం..!

ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యప్పరెడ్డి - ఘనంగా జిల్లా 12వ మహాసభ



మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్‌టిసిని ప్రయివేట్ రంగం వైపు తీసుకెళ్లేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని, అందులో భాగంగానే ఎలక్ట్రికల్ బస్సులను ప్రయివేట్ వారితో నడిపే ప్రయత్నం చేస్తున్నారని, ఈ ప్రయత్నాన్ని ఎస్‌డబ్ల్యుఎఫ్ అడ్డుకొని కార్మిక హక్కుల పరిరక్షణకు కృషి చేస్తుందని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఎపిఎస్ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా 12వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ఆ సంఘ: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యప్పరెడ్డి ముఖ్యఅతిథిగా హాజంయ్యారు. మహాసభల ప్రారంభోత్సవానికి ముందుగా ఎస్‌డబ్ల్యుఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన మహాసభ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యప్పరెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులను ప్రయివేటు వారితో నడపాలని చూస్తున్నారని ఈ ప్రయత్నాన్ని అడ్డుకుం టామని, కార్మిక హక్కుల మీద దాడి తీవ్రతమైందని ఆర్టీసీ ఉద్యోగులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్‌టిసి కార్మిక సమస్యల పరిష్కారమవుత ాయని ఉద్యోగులు ఆశించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలు అవలంభిస్తుందన్నారు. ఆర్‌టిసి ఉద్యోగుల న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపించాలని లేనియడల భవిష్యత్తులో ఐక్య కార్యాచరణ రూపొందించుకోని తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలు మార్పుతో, పని గంటల పెంపుతో.. రాత్రి సమయాల్లో మహిళలు పనిచేయాలని చట్టంలో మార్పులతో కార్మికుల మీద పని భారం పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 11, 12 తేదిలల్లో జరుగు సిఐటియు జిల్లా మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని ఆ దిశగా పోరాటాలు చేస్తామన్నారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రమణ్యం ప్రసంగిస్తూ ఆర్టీసీలో ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన ఆర్థిక పరమైన సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగుల యొక్క బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు.



నూతన కమిటీ ఎన్నిక

అనంతరం నూతన కమిటీ 17 మందితో ఏర్పడింది. గౌరవ అధ్యక్షులుగా అక్కయ్య గారి కష్ణయ్య అధ్యక్షులుగా షేక్ షబ్బీర్, కార్యదర్శగా డి రమణయ్య కోశాధికారిగా ఎస్.కె ఖాజావలి మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కష్ణారావు జోనల్ కార్యదర్శి ఖాజావలి జోనల్ నాయకులు నాగేంద్ర, దశరథ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ



ప్రజాశక్తి-కందుకూరు :ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నెల్లూరు డివిజన్ 6వ మహాసభల కరపత్రాలను కందుకూరు ఎల్ఐసి బ్రాంచ్ వద్ద మంగళవారం ఆవిష్కరించారు. ఎఒఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్ మాట్లాడారు. "సేవ్ ఎల్ఐసి - ప్రొటెక్ట్ ఏజెంట్స్" నినాదంతో పనిచేస్తున్న ఎల్ఐసిఎఒఐ నెల్లూరు డివిజన్ 6వ మహాసభలు ఈనెల19న కందుకూరులో జరుగుతాయని, జయప్రదం చేయాలనాన్రు. ఎల్ఐసిఎఒఐ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెజవాడ శివయ్య, సిహెచ్. నరసింహారావు మాట్లాడుతూ ఎల్ఐసి పరిరక్షణ కోసం ఎల్ఐసిఎఒఐ అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఐసిఇయు బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు షబ్బీర్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఎల్ఐసిఎఒఐ బ్రాంచి నాయకులు బి.మధుబాబు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం అందజేయాలి

వలేటివారిపాలెం : మండలంలోని వలేటివారిపాలెంలో జరిగిన ఆశా డే సమావేశం జరిగింది. సిఐటియు వలేటివారిపాలెం మండల కన్వీనర్ సాదు చెన్నకేశవులు, కో కన్వీనర్ ఎస్.డి. గౌస్ బాషా పాల్గొని మాట్లాడారు. ఆశాల సమస్యలపై వలేటివారి పాలెం సిహెచ్ఓ శివరామయ్యకు వినతిపత్రం ఇచ్చారు.ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకులు నాయకులు జీ. ఆదిలక్ష్మి, ఎల్ పద్మ,జీ. చంద్రకుమారి, పి.లక్ష్మి రాజ్యం ఉన్నారు.



వలేటివారిపాలెంలో..

ఉలవపాడు : ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు ఎనిమిది వేలు చెల్లించాలని కోరుతూ చాకిచర్ల పి.హెచ్.సి వరద నిరసన కార్యక్రమం నిర్వహించారు ఇటీవల డాక్టర్లు చేస్తున్న న్యాయమైన సమ్మె ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీ. హెచ్.ఎన్ శోభ కి వినతి పత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్ నాయకులు దన్యాసి కోటేశ్వరమ్మ, శ్యామల, కోటేశ్వరి, వరలక్ష్మి,అరుణ,కొండమ్మ,సుబ్బారామ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



ఉలవపాడులో..

లింగసముద్రం లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల ధర్నా జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు,గుడ్లూరు మండల కన్వీనర్ కే.వెంకయ్య పాల్గొని ప్రసంగించారు. జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ధర్నా అనంతరం సిహెచ్ఓ శ్రీ0నివాస రావుకి వినతి పత్రం అందజేశారు.ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, కే రవణమ్మ, ఎస్.కె అలీషా, శ్రీలక్ష్మి,ఎం.లక్ష్మీదేవి,ఎస్కే సుల్తాన్ బీ, సార్ల మాధవి, మణి కుమారి,పూర్ణిమ,ఎల్ రమణమ్మ ఉన్నారు.



లింగసముద్రంలో..

నూతన కమిటీ ఎన్నిక :లింగసముద్రం పిహెచ్‌సి సెంటర్లో, అనుబంధంగా, కొంతమందితో ఆశ వర్కర్ యూనియన్ కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్షులుగా కాటా రవణమ్మ, కార్యదర్శిగా ఎం శ్రీలక్ష్మి, కోశాధికారిగా,ఎస్.కె అలీషా, కమిటీ సభ్యులుగా,పి. అనూష,సిహెచ్ పూర్ణిమ,దార్ల మాధవి,ఏ.గీత,ఎం.లక్ష్మీదేవి, సిహెచ్ కోటమ్మ జే ఈశ్వరమ్మ ఎన్నికయ్యారు.

గుడ్లూరు : ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకి 26,000 చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని 9 డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇన్‌ఛార్జి డాక్టరు రాజశేఖర్ కి వినతి పత్రం అందజేశారు. సిఐటియు మండల కన్వీనర్ కొట్టే వెంకయ్య ఐద్వా నాయకురాలు సుంకర విజయలక్ష్మి ఆశా వర్కర్ల యూనియన్ లీడర్లు శ్రీ లక్ష్మీ కుమారి శేషమ్మ జ్యోతి ఆర్ రమాదేవి నాగేశ్వరి ఉన్నారు.



గుడ్లూరులో..

వైసిపి బలోపేతానికి కృషి : బుర్రా



ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి సంస్థాగత నిర్మాణం పై పార్టీ ముఖ్యనేతలతో కందుకూరు పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణష్ట్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుర్రా , పార్టీ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడారు. ముఖ్య నాయకులు తోకల కొండయ్య ,రావులకొల్లు బ్రహ్మానందం ,కె.సాంబశివరాజు ,గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, పాశం కొండయ్య ,అనుమోలు లక్ష్మీ నరసింహ, నోటి వెంకటేశ్వర రెడ్డి ,నన్నం పోతురాజు ,షేక్ రఫీ ,వేలిచెర్ల ధన కోటి ,చీమల వెంకటరాజా, ఉచ్చులూరి రవీంద్ర, బిల్లా రమణయ్య, పెన్నా కృష్ణయ్య పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జయంతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా బ్రహ్మర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ మంగళవారం నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వాల్మీకి గురించి కలెక్టర్ వివరించారు.గ్రంథాలయంలోకందుకూరు శాఖ గ్రంథాలయంలో రామాయణ రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా విద్యార్థులతో పాటు నివాళులు అర్పించడం జరిగింది.గ్రంథ పాలకురాలు పి. నాగరాజని కార్యక్రంలో పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం..

ప్రజాశక్తి -కందుకూరు : కలెక్టర్ హిమాన్షు శుక్లా కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ హిమ వంశీతో కలిసి కరేడు వద్ద నిర్మితమవుతున్న ఇండోసోల్ పరిశ్రమకు సంబంధించి భూములు ఇచ్చిన రైతులతో సమీక్ష నిర్వహించారు. ఉప్పరపాలెం, రామక్క ష్ణాపురం, ఉలవపాడు, చేవూరు,రావూరు,కరేడు రైతులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరుగే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసానిచ్చారు. ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ఎంత మేర నగదు చెల్లించవలసిందో చర్చించి తగు చర్యలు తీసుకుం టామన్నారు. ఎపిఐఐసి జడ్ఎం రాజ శేఖర్, ఎపిఎంఐపి జడ్ఎం శివకుమార్ ఉన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయం : సిపిఎం

పలుచోట్ల నిరసనలు

ప్రజాశక్తి-నెల్లూరు :చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడేందుకు ప్రయత్నించడం హేయమని, ఈ చర్యలను పరిశీలిస్తే మతోన్మాద మూకల ప్రమాద తీవ్రతకు పరాకాష్టగా పరిగణలోకి తీసుకోవాల్సి వస్తుందని సిపిఎం నగర కమిటీ పేర్కొంది. మంగళవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై మతోన్మాద వైఖరితో దాడికి ప్రయత్నించడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రజలందరూ ముక్తకంఠంతో దాడిని ఖండించాలని,భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పిలుపు నిచ్చారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చీఫ్ జస్టిస్ గవాయి పై మతోన్మాద వైఖరితో దాడికి యత్నించడం భారత రాజ్యాంగ స్ఫూర్తి పై, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే వ్యవస్థపై దాడి చేయడమేనన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ,అత్తిమూరు శ్రీనివాసులు, షేక్ రషీద్,ఎం చిరంజీవి, కే చెంగయ్య,కే. ఏమేలు తదితరులు పాల్గొన్నారు

ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌లో : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై మతోన్మాదుల దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌టిసి ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం, సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పై ఒక మతోన్మాది షఉ విసరడం దారుణమన్నారు. ఇది ప్రజా ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అన్నారు. ఈ ఘటనకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు కె. పెంచల నరసయ్య, అబ్దుల్ అజీజ్, షేక్ షాహినా బేగం, కట్టా సతీష్‌కుమార్, సుధాకర్, కోటేశ్వరరావు, మాల కొండయ్య, సుధీర్, ఈశ్వరయ్య, కష్ణమూర్తి, సురేష్, లవన్, శ్యామ్ సన్, పోల్ రెడ్డి, భవాని ఉన్నారు.




నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

బార్ అసోసియేషన్ ఖండన

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డిఆర్ గవాయ్‌పై దాడి చేయడం దుర్మార్గమని నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.అయ్యప్పరెడ్డి, ప్రధాన కార్యదర్శి నక్కల నాగరాజు, ఎపి స్టేట్ బార్ కౌన్సిల్‌సభ్యులు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, న్యాయవాది ఐ.రాజాలు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా తెలిపారు. భారతీయుల మధ్య కుల చీలికలు, మత విభేదాలు మరింత పెచ్చరిల్లేలా అసాంఘిక శక్తులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.ఈ దుష్ట ప్రయత్నాల్లో భాగమే దేశ చరిత్రలోనే ఎన్నడూ జరుగని అత్యంత అమానుషం దేశ అత్యున్నత న్యాయస్థానం, భారతీయులకు గౌరవనీయమైన సుప్రీం కోర్టులో జడ్జిపై దాడి జరిగిందని తెలిపారు.భారత ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసరడం దారుణమన్నారు.ఇలాంటి చర్యలను ప్రజలంతా ఖండించాలన్నారు.

కందుకూరు :సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై మతోన్మాద లాయర్లు చట్ట వ్యతిరేకంగా కోర్టు పరిధిని ధిక్కరించి దాడికి యత్నిం చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పలువురు పేర్కొన్నారు. మంగళవారం కందుకూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశమైన అఖిలభారత మాల సంఘాల జేఏసీ గౌరవ అధ్యక్షులు పాలేటి కోటేశ్వర రావు,అడ్వకేట్ మాధవరావు,కిరణ్ పంది కోటేశ్వరరావు, చెక్క సింగయ్య ,దాసరి వెంకటేశ్వర్లు, ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ సెక్రెటరీ నెతి మహేశ్వర రావు, కార్యకర్త ఈశ్వరమ్మ ,సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ , ఎం సుభాన్, కాంగ్రెస్ పార్టీ నుంచి చింతరబోయిన నరేష్ ,బాల బ్రహ్మచారి తదితరులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపెమతోన్మాద అడ్వకేట్ కిషోర్ దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు. నేతి మహేశ్వర రావు, అఖిలభారత మాల సంఘాల జేఏసీ గౌరవ అధ్యక్షులు పాలేటి కోటేశ్వ రరావు మాట్లాడారు. దాడికి యత్నించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పి కోటేశ్వర రావు, బాబురావు, హరి బాబు,అల్లూరి చంద్ర పాల్గొన్నారు.



కందుకూరులో..

వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు :ఇచ్చిన మాట ప్రకారం సమ్మె కాలం జీతం ఇవ్వాలని, 60 సంవత్సరాల నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారసులకు ఉద్యోగావకాశం కల్పించాలంటూ డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర కమిటీ నగరంలో నిరసన ర్యాలీ చేపట్టింది. మంగళవారం ఈ నిరసన ర్యాలీ నగరంలోని పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి ములుముడి బస్టాండ్ సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ మనోజ్ కుమార్,ఎం అశోక్ ప్రసంగించారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర నాయకులు మట్టిపాటి శ్రీనివాసులు, తాళ్ళూరి లోకేష్, జయకుమార్,చంద్రమ్మ, రాంబాబు,షేక్ షబ్బీర్,షఫీ, తాళ్ళూరి రమేష్, పందల శ్రీనివాసులు పాల్గొన్నారు.



సూర్య ఘర్ పథకంపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : పియం సూర్య ఘర్ పథకంపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు విస్తతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను,వెండర్స్‌ను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం కొరారు. మంగళవారం విద్యుత్ భవన్ లోని స్కాడా సమావేశ మందిరంలో జిల్లా లోని అన్ని డివిజన్ ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ జిల్లాలోని సోలార్ వెండర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించి సూర్య ఘర్ పథకం పై అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలు తీరును, పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అంతరాయం కలగకుండా సరఫరా చేసేలా ప్రత్యేక దష్టి సారించాలన్నారు. జిల్లా సూర్య ఘర్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్స్ సోమశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోవూరు రమేష్ చౌదరి ఉన్నారు.

ఔషధ నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయాలి

ప్రజారోగ్య వేదిక

ప్రజాశక్తి-నెల్లూరు

భారతదేశంలో ఔషధ నియంత్రణ చట్టాన్ని పక్కాగా అమలు చేసి నాసిరకం, నకిలీ మందుల సమస్యను పరిష్కరించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజా రోగ్యవేదిక రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వానికి ఫ్యాక్స్ ద్వారా ఓ లేఖను పంపించిందని ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ డాక్టరు ఎం.వి.రమణయ్య, టి.కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. డైయిథిలిన్ గ్లైకాల్‌తో కలుషితమైన దగ్గు మందు కారణంగా మధ్యప్రదేశ్ రాజస్థాన్ రాష్ట్రాలలో ఇటీవల 12 మంది చిన్న పిల్లలు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. రోగుల ప్రాణాలను కాపాడడానికి భారతదేశ ఔషధ నియంత్రణ చట్రాన్ని బలోపేతం చేయడానికి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన తక్షణ అవసరాన్ని ఈ చంటి పిల్లల మరణాలు నొక్కి చెబుతున్నాయన్నారు. జనరిక్ మందుల తయారీలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న భారతదేశం ఈ నాసిరకం ఔషధాల కారణంగా ప్రజారోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ డేటా ప్రకారం ఏటా పరీక్షించబడే నమూనాలలో 3 నుంచి 4 శాతం మందులలో నాణ్యతా ప్రమాణాలు తక్కువగా ఉన్నాయన్నారు.

జంట హత్యల కలకలం..

కర్రలతో కొట్టి చంపిన దుండగులు

ప్రజాశక్తి-నెల్లూరు


నెల్లూరు నగరంలో ఇద్దరు వ్యక్తుల దారుణ హత్య కలకలం రేపింది. సోమవారం అర్థరాత్రి దాటిన తరువాత కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పెన్నానది బ్యారేజీ, తిక్కన పార్కు సమీపంలో ఇద్దరు వ్యక్తులను కర్రలతో తలపై అత్యతం దారుణంగా కొట్టి హత్యచేసి జాఫర్ సాహెబ్ కాలువలో పడవేసి పారిపోయారు. మంగళవారం స్థానికంగా ఉన్న కొందరు కాలువలో పడిఉన్న ఒక మృత దేహాన్ని గుర్తించి సంతపేట పోలీసు స్టేషన్‌కు సమాచారం అందజేశారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న సంతపేట పోలీసు స్టేషన్ సిఐ దశరథరామయ్య తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు సంబంధించిన సమాచారం తెలుసుకున్న నగర డిఎస్‌పి పి.సింధుప్రియ, క్లూస్ టీం బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. జాఫర్ సాహెబ్ కాలువ నీటిలో పడిఉన్న మృత దేహాన్ని భారీ క్రేన్ సహాయంతో పోలీసులు వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. అదే సమయంలో హత్య జరిగిన ప్రాంతాన్ని పోలీసులు పరిశీలిస్తున్న తరుణంలో మరో మృతదేహం కాలువకు మరో వైపు పడి ఉండటాన్ని గుర్తించారు. ఆ మృత దేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. పోలీసుల వివరాల మేరకు . జాఫర్ సాహెబ్ కాలువ, తిక్కన పార్కుకు సమీపంలోని విద్యుత్తు సబ్‌స్టేషన్ మార్గంలో నిందితులు, మృతులకు మధ్య వాదోపవాదాలు, తోపులాటలు జరిగినట్లు కొన్ని ఆధారాలు పోలీసులకు లభ్యమయ్యాయి. ఆ ప్రాంతం నుంచి రక్తగాయాలతో ప్రాణభయంతో జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతానికి మృతులు వచ్చినప్పటికీ నిందితులు వారిని వెంబడించి కర్రలతో తలపై భారీగా కొట్టి ఒకరిని కాలువలో వేశారు. మరొకరిని అక్కడ నుంచి సుమారు 30 నుంచి 40 మీటర్ల వరకు రోడ్డుమీద లాక్కుంటూ తీసుకొచ్చి అదే కాలువకు మరోవైపు వెసి ఘటనా స్థలం నుంచి పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. పోలీసు అధికారులు విచారణలో మృతి చెందిన వారిలో ఒకరు పోలయ్య (55) గా నిర్ధారించుకున్నారు. రెండవ మృత దేహం శివ (25) అని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండవ మృత దేహనికి సంబంధించి పోలీసులకు ఖచ్చితమైన ఆధారాలు లభ్యం కాకపోవడంతో ఆ మృత దేహం ఎవరనేది కచ్చితత్వం లభించలేదు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు సమీపంలోని విద్యుత్తు హత్యకు గురైన వారు మత్స్యకారులా.. లేక డ్రెయినేజీ కాలువల్లో స్టీల్ తొలగించే వారా అన్నది పోలీసు విచారణలో నిర్ధారణ కావాల్సి ఉంది. హత్యకు పాల్పడిన వారు గంజాయి మత్తులో ఈ ఘాతుకానికి ఒడిగట్టారా.. లేక మరే కారణాలు ఏమైనా ఉన్నాయో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

హత్య కేసులో

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని దారకానిపాడు పెద్దపవని- రాళ్లపాడు మార్గమధ్యలో విజయదశమి రోజున పతకమ ప్రకారమే కాకర్ల ప్రసాద్, వారి కుటుంబ సభ్యులు కలిసి లక్ష్మీనాయుడును హత్య చేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతోంది. మంగళవారం . యువ పారిశ్రావికవేత్త రామిశెట్టి వెంకట వంశీ, కాపు రాక్స్ జిల్లా అడ్మిన్ రామ్మోహన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. హత్యకు గురైన లక్ష్మీనాయుడు భార్య వారికి వివరించింది. తన భర్తను హత్య చేశారని. తనని ప్రసాద్ అనేక రకాల ఫోన్ నెంబర్ల ద్వారా ఫోన్లు చేస్తూ మానసికంగా ఇబ్బంది పెట్టేవాడని వాపోయింది.తనను మానసికంగా హింసిస్తున్న తీరును భర్త లక్ష్మీనాయుడుకు వివరించానని తెలిపింది. తన భర్త, మరుదులు ఇద్దరు కాకర్ల ప్రసాద్‌ను మందలించారన్నారు. దీనిపై కోపం పెంచుకున్న ప్రసాద్ తన భర్త పై గుడ్లూరు పోలీస్ స్టేషన్లో ట్రక్కు ఇవ్వలేదని కేసు పెట్టారన్నారు. ఎస్ఐ వై వెంకట్రావుకు జరిగిన విషయం మొత్తం చెప్పామన్నారు. అతని వల్ల తమకు ప్రాణహాని ఉందని ఎస్ఐకి చెప్పినట్లు తెలిపారు.అనంతరం ఎస్ఐ అందరినీ మందలించి పంపించారన్నారు. అది మనసులో పెట్టుకొని హత్యకు ముందు నీ భర్తను మీ మరుదలను హత్య చేస్తానని హెచ్చరించాడన్నారు. నిన్ను వదిలిపెట్టనని.' మీ కుటుంబంలో ఎవరిని వదిలి పెట్టనని బెదిరిం చారన్నారు. ఆక్రమంలోనే కందుకూరు వైపు వెళ్తున్న తన భర్త, మరుదులను కారుతో ఢీకొట్టి చంపాడన్నారు. కేసు పూర్వపరాలు తెలుసుకున్న యువ పారిశ్రామికవేత్త రామిశెట్టి వెంకట వంశీకష్ణ. కాపు రాక్స్ జిల్లా అడ్మిన్ రామ్మోహన్. గ్రామస్తులు శివాజీ తదితరులు కందుకూరు డిఎస్‌పి బాలసుబ్రమణ్యంను కలిశారు. ఈ కేసును లోతుగా విచారణ జరిపి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు. దీనిపై డిఎస్‌పి స్పందిస్తూ రెండు రోజుల్లో అరెస్టు చేసి కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు.



పరామర్శిస్తున్న దృశ్యం

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాశక్తి-కావలి : చేవూరు మాలకొండయ్య అనే వికలాంగుడు ముసునూరు గ్రామం ఓల్డ్ఏజ్ పెన్షన్ నుంచి వికలాంగుల పెన్షన్ రూ.15 వేలకు మంజూరు చేయమని మంగళవారం ఆర్డిఒకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వికలాంగుల రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు మాట్లాడారు. ఆయన ఎస్టి యానాది కులమునకు సంబంధించిన వాడు అని, ఆయన భార్య కూడా పక్షవాతం వల్ల మంచంలోనే ఉందని, ఆమెకు కూడా వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని అడిగారు. సచివాలయం అధికారులు ఒక ఇంటిలో ఇంకొకరికి పెన్షన్ ఇవ్వరని, ఆయన భార్య సదరం సర్టిఫికెట్కు మెన్షన్ చేయకుండా నిరాకరిస్తున్నారు. వికలాంగులకు ఒక ఇంటిలో ఎంతమంది ఉన్నా వారందరికీ ఇవ్వవచ్చు అని, సచివాలయం వారికి తెలియజేశారు. దగదర్తి మండలం శెట్టిపల్లి రామయ్య సన్నాఫ్ శేషయ్య అన్న తన భూమిని అక్కచెల్లెళ్ళు, మేనల్లుళ్ల కలసి అమ్ముకున్నారని, పూర్తి చెవుడు, వికలాంగుడైన అమాయకుడైన శెట్టిపల్లి రామయ్యకు తన పొలంను ఏదోకరకంగా ఇవ్వాలని, అవసరమైతే గ్రామసభ ఏర్పాటు చేసి పోలీస్ప్రొటెక్షన్ పెట్టైనా ఇప్పించాలని కోరారు. దివ్యాంగునని మోసం చేయటం అన్యాయ మని కావలి ఆర్డిఒకు విన్నవించారు. తప్పనిసరిగా గ్రామసభ పెట్టి సమస్యను పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు.

ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకోండి..

ప్రజాశక్తి-మర్రిపాడు : రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఎపి తరపున ప్రయివేట్ దేవాలయాల్లో దూప, దీప, నైవేథ్యాలకు రూ.10వేలు అందుకుంటున్న అర్చకులలో ఎవరైనా తల్లికి వందనం ప్రభుత్వ పథకం రానివారు తహశీల్దార్ కార్యాలయంలో వివరాలను ఇవ్వాలని తహశీల్దార్ అనిల్కుమార్ యాదవ్ తెలియజేశారు. వివరాలను అందజేస్తే తల్లికి వందనం కింద నగదు బదిలీకి సత్వర చర్యలు చేపడతామన్నారు. ఈ అవకాశంను సంబంధిత లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-ఉదయగిరి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు డివిజనల్ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జి వి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. క్రీడా పోటీల్లో ఉదయగిరి ప్రథమ స్థానంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పోషకాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆత్మకూరు సిడిపిఒ సునీత పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్ పల్లి-1 అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, పోషక పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఒ సునీత మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారని, రోజూ ఆహారంలో చిరుధాన్యాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె వివరించారు. గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి బాలామృతం ప్లస్ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి షకీలా, అంగన్వాడీలు తదితరులున్నారు.

నీటి వనరుల గణనపై సమీక్ష




ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 7వ చిన్న నీటి వనరుల గణనపై మంగళవారం గ్రామ రెవెన్యూ అధికారులతో తహశీల్దార్ అనిల్కుమార్ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో చిన్ననీటి వనరుల గణన ఆగస్టులో మొదలైనా ఇప్పటికి పూర్తికాలేదన్నారు. మండల వ్యాప్తంగా 3వేల చిన్న నీటి వనరులు ఉండగా అందులో ఇప్పటివరకు 1100 మాత్రమే గణన చేసి ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం 15వ తేదీలోపు ఈ గణన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎస్ లత, ఎఎస్ఒ.రామ కిషోర్, ఆర్ఐ.సాయి కుమార్, వి ఆర్ఒలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

జిఎస్టి 2.0పై అవగాహన



ప్రజాశక్తి-కావలి : కావలి సర్కిల్, నెల్లూరు విభాగానికి చెందిన రాష్ట్ర పన్నుల సహాయ కమిషనర్ పి.ఎస్.ఎస్. వరప్రసాద్ రావు 'జి.ఎస్.టి 2.0' - 'సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్'పై అవగాహన కార్యక్రమాన్ని కావలి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యక్ష పన్నులు (డైరెక్ట్ టాక్స్), పరోక్ష పన్నులు (ఇండైరెక్ట్ టాక్స్) మధ్య తేడాను వివరించి, వ్యాట్, జనరల్ సర్వీస్ ట్యాక్స్ వంటి పన్నులను విలీకృతం చేసి ఏర్పడిన సరుకులు, సేవల పన్ను (జిఎస్టి) వ్యవస్థ గురించి వివరించారు. కార్యక్రమంలో కావలి సర్కిల్ రాష్ట్ర పన్నుల సహాయ కమిషనర్ పి.ఎస్.ఎస్. వర ప్రసాద్ రావు, వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ సిబ్బంది, కావలి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సుధీర్ కుమార్ ప్రియ, ఎలక్ట్రికల్ విభాగాధిపతి సుబ్బన్న సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్షన్ విభాగ అధిపతి, ఆంగ్లభాష ఉపన్యాసకులు కృష్ణయ్య తదితరులు హాజరయ్యారు.



ధాన్యం కొనుగోలు చేస్తాం...

- పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి అన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనతో మండలంలోని మహిమలూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్మకూరు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీకి మార్చారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పుట్టికి రూ.20,360లు ఇస్తుందని, దళారులు రూ.15,200లకు ఇస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మహిమలూరులో రైతులను పరామర్శించారు. ఆయనవెంట ఎఎంసి వైస్ చైర్మన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు వల్లూరు వెంకట రమణారెడ్డి, నిజామా నరసింహులు, సింగిల్ ఫార్మర్స్ సొసైటీ మేనేజర్ శ్రీనివాస్, ఎఎంసి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రైతు కంట కన్నీరు..!

- కల్లాల్లోనే ధాన్యం విక్రయం
- రెండు కొనుగోలు కేంద్రాలతో అవస్థలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రైతు పండించిన పంటకు మద్దతు ధర లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. ఒక్కోసారి కల్లాల్లోనే ధాన్యం అమ్ముకోవాల్సిన దుస్థితి. మండలం మొత్తమ్మీద రెండు కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. దాంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఖరీఫ్ సీజను పురస్కరించుకొని మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం మండలంలోని తోటపల్లిగూడూరు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్)లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఈ మేరకు గోనెసంచులు, తేమశాతం లెక్కింపు, రవాణా వాహనాల సమస్యలు లేకుండా చర్యలు తీసుకొంటున్నారు. ఖరీఫ్ సీజన్లో మండలంలో సుమారు 7వేల నుంచి 10వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేపట్టారు. రైతులు కె.ఎస్.ఎం 1638, ఎంటియు 1010 రకాలను పండించారు. సగటున ఎకరాకు 3.50 పుట్ల నుంచి 4 పుట్లు వరకు ధాన్యం దిగుబడి అయింది. దిగుబడి ఈ మేరకు లెక్కిస్తే రూ.28వేల నుంచి రూ.30వేల పుట్లు వరకు దిగుబడి అయినట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పుట్టి ధాన్యం రూ.19,750 ప్రకటించగా, రైసు మిల్లర్లు ధాన్యం దళారులు మాత్రం పుట్టి ధ్యాన్యాన్ని కేవలం రూ.15 వేల నుంచి రూ.16 వేల వరకు రైతుల నుంచి కొనుగోలు చేస్తుండడం గమనార్హం. గత వైసిపి ప్రభుత్వంలో రెండు పిఎసిఎస్లతో పాటు రైస్ మిల్లుల్లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ప్రభుత్వంలో కేవలం రెండు కొనుగోలు కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేయడం గమనార్హం. దిగుబడి అయిన ధాన్యాన్ని పరిగణలోకి తీసుకొని అధికారులు రై తులకు గోనెసంచులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆన్లైన్ పోర్టల్లో రైస్ మిల్లర్లు రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు చేపడుతున్నారు. ఈ-పంట నమోదు, రైతుల ఈ-కెవైసి నూరుశాతం పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా రైతులు కోరుకున్న రైస్ మిల్లులకే ధాన్యం పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించేందుకు రైతు సదస్సులు నిర్వహిస్తున్నారు. సేకరించిన ధాన్యం రవాణాకు ఉపయోగించే వాహనాలకు జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతు సేవా కేంద్రం నుండి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించే సమయంలో తేమశాతం కచ్చితంగా లెక్కించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచిస్తున్నారు. ఈ మేరకు ధాన్యం సేకరణలో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. రైతు సేవా కేంద్రంలో తేమ శాతం కొలిచే యంత్రాలు, తూనికలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోనున్నారు. మండల స్థాయిలో ఎక్కడా రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తహశీల్దార్లు, ఎంపిడిఒలు ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నారు. రైసుమిల్లులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, లారీ యజమానులు అసోసియేషన్ ప్రతినిధులతో అధికారులు సమన్వయము చేసుకుని ధాన్యం సేకరణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఏదేమైనా మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో పండే ధాన్యానికి కేవలం రెండు కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు చేయడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలం మొత్తానికి కేవలం రెండు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేయడం ఒక విశేషం అయితే, ధాన్యం విక్రయాలు సగంబడా అయిన అనంతరం అధికారులు హడావిడి చేస్తుండడం మరో విశేషం.



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం

దళారులు, మిల్లర్లు దోచుకున్నారు.. ఎస్కె బాబు, రైతు



గతంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పుట్టి రూ.21వేలకు కొనుగోలు చేశారు. ఈ ఏడాది ఆ పని జరగలేదు. అధికారుల చుట్టూ తిరిగినా మద్దతు ధర లభించలేదు. ప్రభుత్వం పుట్టి రూ.22వేలు ధర వచ్చేలా చట్టం చేయాలి. నీళ్ల బాటిల్కు ధర వాళ్లు ప్రకటిస్తున్నారు. రైతులకు ఎప్పుడు మద్దతు వస్తుందో తెలియడం లేదు.



మాట్లాడుతున్న పులిగండ్ల శ్రీరాములు

రైతుసంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఎపి రైతుసంఘం మండల 2వ మహాసభ వరికుంటపాడు మండల కేంద్రంలో మట్టే హరినారాయణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాసభను ఉద్దేశించి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిధులను వెచ్చించి వెలిగొండ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్కు నీరు అందించాలని గండిపాలెం ప్రాజెక్ట్ పరిధిలోని 5వ నెంబర్ కాలువకు మరమ్మతులు నక్కలగండి ప్రాజెక్ట్ కాలువ మరమ్మతులను పూర్తి చేసి ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాకు వెంకటయ్య, ఉదయగిరి సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి కోడె రమణయ్య, పాల్గొని రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పావులూరి నాగేశ్వరరావు (బాబు), ఉపాధ్యక్షులుగా చీర్లదిన్నె నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శిగా కె.వెంకటేశ్వర్లు, ట్రెజరర్గా కె సుబ్బారావు, కమిటీ సభ్యులుగా ఆండ్రా ప్రసాదరెడ్డి, మాదాల భూమయ్య, కామినేని ఎరుకులయ్య ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

8 గంటల పని విధానాన్నే కొనసాగించాలి

ప్రజాశక్తి-కావలి

కార్మికులకు 13గంటల పని విధానం కాకుండా 8గంటల పని విధానాన్నే కొనసాగించాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కావలి రూరల్ మండల సిఐటియు జనరల్ బాడీ సమావేశం తుమ్మలపెంట గ్రామంలో జి.చంద్రసేన అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సిఐటియు ఇన్ఛార్జ్ తాళ్లూరు మాల్యాద్రి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ పనిగంటలను రోజుకి 8 గంటల నుండి 13 గంటలు చేయడం సరి కాదని వేతనాలు తగ్గుతాయని పెంచాలని సిఐటియు సభ్యులుగా అందరూ కలిసి మన సమస్యలు కోసం పోరాడాలన్నారు. ఈ నూతన కమిటీ కన్వీనర్గా రాధిక, కోకన్వీనర్గా జి.చంద్రసేన, కోశాధికారిగా హిమబిందు, మరో ఆరుగురు సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. దానికి కావలి రూరల్ మండలం వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం.రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు ఎస్.ఆర్. శంకరన్



ప్రజాశక్తి-కావలి

పీడిత ప్రజల పక్షపాతి, ఐఎఎస్ అధికారులకు ఆదర్శప్రాయుడు ఎస్ ఆర్ శంకరన్ అని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్.ఆర్. శంకరన్ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కలెక్టర్గా ఆంధ్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా త్రిపుర రాష్ట్రానికి ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేశారని తెలిపారు.

సిజెఐపై దాడి గర్హణీయం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్పై ఓ లాయర్ దాడికి నిరసనగా ఆత్మకూరు బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం తమ విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. కోర్టు నుండి ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది కెవి శేషారెడ్డి మాట్లాడుతూ ఈ చర్య కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, ఇది రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మొదటి కోర్టులో విచారణ జరుగుతుండగా అడ్వకేట్ రాకేష్కిషోర్ ప్రధాన న్యాయమూర్తిపైకి షూ విసరడానికి ప్రయత్నించిన సంఘటనను సరిదిద్దని, సిబ్బంది అడ్డుకోవడానికి ప్రయత్నించినా లెక్క చేయకుండా ఇతర వస్తువులను విసిరి దాడికి తెగబడటం, అనంతరం సిబ్బంది తీసుకెళ్తున్నప్పుడు సనాతన ధర్మాన్ని కించపరిచిన వారిని వదలను అంటూ కేకలు వేయడం మతోన్మాదానికి, అసహనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఈ సంఘటన న్యాయవ్యవస్థ స్వతంత్రత, లౌకికవాదంపై జరిగిన దాడి అని, ఇది భారత దేశ ప్రతిష్టను హరించే చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశ ప్రజలు దీనిని క్షమించరాదని, అసహనం హద్దులు దాటి అన్ని వ్యవస్థలపై దాడి చేస్తోందని శేషారెడ్డి హెచ్చరించారు. ఈ దుశ్చర్యను న్యాయమూర్తులు, న్యాయవాదులు, రాజ్యాంగాన్ని ప్రేమించే అంబేద్కరిస్టులు, దళితులు, మైనారిటీలు, హిందువులు, ప్రజాస్వామ్యవాదులు, వామపక్ష వాదులు కుల మతాలకు అతీతంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు లాయర్ల అసోసియేషన్ అధ్యక్షులు సిరాజుద్దీన్, సీనియర్ న్యాయవాదులు ఎల్వి రమణయ్య, నజీర్, నందా ఓబులేసు, తిరుపతయ్య, మధు, హరికృష్ణ, పార్థు, రాంగోపాల్రెడ్డి, జ్యోతి, శ్రీనివాసులు, ప్రజాసంఘాల నాయకులు డేవిడ్ రాజు, అన్వర్ బాషా, వాగాల శ్రీహరి, గంటా లక్ష్మిపతి, వాగాల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



సిజెఐపై దాడి బాధాకరం - ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గవాయ్పై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డిఒ బి.పావనికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు కెసి కృష్ణయ్య, మున్సిపల్ మాజీ వైస్చైర్మన్ సంధాని, సాధిక్ హుస్సేన్, ఆవాజ్ నాయకులు యస్థాని, డివైఎఫ్ఐ నాయకులు వాగాల శ్రీహరి, సిపిఎం పట్టణ కార్యదర్శి కె డేవిడ్ రాజు, జీ లక్ష్మిపతి, షేక్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

- ప్రజాసంఘాల ఖండన - విధులు బహిష్కరించి నిరసన ర్యాలీ చేపట్టిన లాయర్లు - నిందితుడిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం

సి.జె.ఐ.పై దాడి గర్హణీయం

ప్రజాశక్తి-కావలి : దేశ అత్యున్నత న్యాయస్థానంలో కేసు విచారణ చేస్తున్న భారత ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ గవాయ్పై అదే న్యాయస్థానంలో లాయర్ రాకేష్ కిషోర్, తన కాలి బూటును విసిరేసి, దాడి చేయడం అత్యంత గర్హనీయమని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, మహిళా సామాజిక కార్యకర్త చాకల కొండ శారద పేర్కొన్నారు. అత్యంత పవిత్రమైన అత్యున్నత న్యాయస్థానంలో విధులు నిర్వహించే సమయంలో ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి అత్యంత హేయమన్నారు. ప్రజాస్వామ్య వాదులంతా దానిని ఖండించాలన్నారు. 71యేళ్ళ లెర్నీడ్ లాయర్ కిషోర్పై అన్నిరకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై అతనిని న్యాయవాదిగా వృత్తి నుంచి బహిష్కరించాలన్నారు.

ప్రజాశక్తి-కావలి : సీనియర్ న్యాయవాది కోర్టు హాలులో గౌరవ ప్రధాన న్యాయమూర్తిపై అగౌరవంగా, నీచమైన రీతిలో దాడికి ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగంపై దాడి అని న్యాయవాది, సామాజిక కార్యకర్త ఐ.సాయి ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో సుప్రీంకోర్టు అనేది ఒక సర్వోన్నతమైన భాగమని దానికి నియమించిన ప్రధాన న్యాయమూర్తి అత్యంత కీలకమైన వ్యక్తి అని, రాష్ట్రపతితో సమానమైన, స్వతంత్ర శక్తి, సామర్థ్యం కలిగిన గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తిపై దాడికి పాల్పడడం మొత్తం భారతదేశానిక మాయని మచ్చ అని, ఇటు వంటి సంఘటనలు చాలా బాధాకరం అని సాయి ప్రసాద్ తెలిపారు.

వన్య ప్రాణి వారోత్సవాలు



మాట్లాడుతున్న డిఆర్ఒ రవీంద్రబాబు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71వ వన్య ప్రాణి వారోత్సవాలను అటవీ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ వారోత్సవాలను గూర్చి డిఆర్ఒ రవీంద్రబాబు మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ, వాటి ఆవశ్యకత, పర్యావరణ సమతుల్యత, అంతరించి పోతున్న జాతుల వల్ల మానవ మనుగడకు ప్రమాదం పొంచి ఉందన్నారు.అలాగే వన్య ప్రాణుల సంరక్షణ వాటి జీవన శైలి, వాటికి ఎదురవుతున్న ముప్పు, అంతరించి పోతున్న వన్య ప్రాణుల రక్షించేందుకు చేపట్టే చర్యలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, అటవీ శాఖ సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మానసిక ఆరోగ్య నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : మనుబోలులోని జెడ్పి బాలికల హైస్కూల్లో మంగళవారం కెరియర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పి.అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శ్రేయస్సు, సున్నితత్వ కార్యకలాపాలు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శ్వాస వ్యాయామాలు, ప్రాణాయామం గురించి వివరించారు. అనంతరం విద్యార్థినులతో ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వసంతకుమారి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-చేజర్ల

సుప్రీంకోర్టు తీర్పు మేరకు కార్మికులకు కనీస వేతనం కింద రూ.26వేలు కల్పించి, పని భద్రత కల్పించాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చేజర్ల మండల మహాసభ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విస్తృత జనరల్ బాడీ మీటింగ్ను ఎస్కె.దిల్షాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా నాయకులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, మారుబోయిన రాజా మధుసూదన పాల్గొని మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానాన్ని తీసుకురావడం కూటమి ప్రభుత్వం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్మికులకు సుప్రీంకోర్టు చెబుతున్నట్టు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని చెప్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.



మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

కార్మిక చట్టాలు అన్నీ కూడా తుంగలోతొక్కి నాలుగు లేబర్ కోడ్గా మార్చడం కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులకు స్కీం వర్కర్లకు ఏదైతే ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చిన వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా చేజర్ల మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్గా ఎస్కె దిల్షాద్, కో కన్వీనర్ గా మాధవి, కమిటీ సభ్యులుగా బి వి సుబ్బమ్మ, బి జ్యోతి, యు సునీత, డీ జయలక్ష్మి, బి సులోచన ఎన్నికయ్యారు. సమావేశంలో వెంకటలక్ష్మి, పెంచలమ్మ, శుభ రత్నమ్మ, ఆశ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయులకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి





సొంత నిధులతో పాఠశాలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులు సందాని బేగం, గాజుల మున్నా ఆదర్శంగా నిలుస్తుండడంపై తోటి ఉపాధ్యాయులతో పాటు స్థానిక పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. పట్టణంలోని షబ్బీర్ కాలనీ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణములో రాళ్ల రప్పలతో నిండి ఉండటంపై విద్యార్థులకు చక్కటి విద్య కాక పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి ఉపాధ్యాయులు పిల్లల కోసం సొంత నిధులతో ర్యాంపును ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పరి సరాలలో కంప కర్ర చెట్లు పెరిగి విషపురుగులు తిరుగుతూ ఉంటే వాటి అన్నింటిని ప్రొక్లైన్ సహాయంతో శుభ్రం చేపించి మట్టి వేయించి పిల్లలకు ఆడుకునేందుకు చక్కగా గ్రౌండ్ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మున్ముందు మరింత అభివృద్ధికి ఎస్ఎంసి కమిటీ సహాయంతో, దాతల సహాయంతో ప్రహరీ గోడలు కట్టుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు వారు తెలిపారు.



విరాళం అందజేస్తున్న కంచి పరమేశ్వర్రెడ్డి

విరాళం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో మరణించిన వారి కర్మకాండల నిమిత్తం రూ.లక్ష నగదును దాతృత్వం చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో పలు వార్డులలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను కంచి పరమేశ్వర్ రెడ్డి స్వయంగా పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేలు చొప్పున 10 కుటుంబాలకు రూ.లక్ష నగదును అందజేశారు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో తమలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ బస్టాండ్, నెల్లూరు పాలెం, హాస్పిటల్ ఎదురుగా మంచినీరు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీరుస్తూ ఈనాడు తమ కుటుంబ సభ్యులు మరణిస్తే తమకు రూ.10వేలు దాతత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డికి తమ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి వేడుకలు



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు బిసి కాలనీలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు బిసి నాయకులు నల్లబోతుల వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, బాణసంచా కాల్చి కేకును కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. వాల్మీకులను ఎస్టిల జాబితాలో చేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ జ్యోతి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి కార్యాలయ సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విఆర్ఒలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్ ప్రభుత్వ శాఖా గ్రంథాలయ ఆవరణలో మంగళవారం గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ డి.వి.నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, యూట్యూబర్ రమణ కుమ్మర పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలతో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వరి, సచివాలయం శానిటైజేషన్ సెక్రటరీలు వి.శివ, కె.బాబు, సచివాలయ ఉద్యోగులు యన్.సురేష్, వి.సుధీర్, డి.అరుణ్ కుమార్, యూట్యూబర్ రమణ కుమ్మర, స్థానిక ప్రజలు, పాఠకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మోటార్ వెహికల్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని ఎంవిఐ రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డ్రైవర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అధ్యాపకుడు మృతి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అహ్మద్ మొహిద్దీన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయన సెలవులపై తమ గ్రామమైన నరసరావుపేటకు వెళ్లారు. తమ గ్రామం నుండి గుంటూరుకు వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాతపడ్డారు. అధ్యాపకుని మృతితో జూనియర్ కళాశాలలో విషాదఛాయలు అలుముకున్నారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎంతో సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్న అహ్మద్ మొహిద్దీన్ మతి చెందడం బాధాకరమని సహచర అధ్యాపకులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ విగ్రహానికి అవమానం

ప్రజాశక్తి బిట్రగుంట: బోగోలు పంచాయతీ చెంచులక్ష్మి పురం గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పేడను పూశారని, రైల్వే విశ్రాంతి ఉద్యోగి, టిడిపి సీనియర్ నాయకులు బోగిరి యోహాను, ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజు బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఎస్ఐ ఎన్.ప్రభాకర్ చేరుకుని స్థానికులతో కలిసి విగ్రహానికి పూసిన పేడను కడిగి పాలాభిషేకం చేశారు. విషయం తెలుసుకున్న కావలి రూరల్ సిఐ పాపారావు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ టిడిపి యువత నాయకులు బోగిరి ప్రభాకర్, బత్తల రవిచంద్ర, విశ్రాంతి ప్రధాన ఉపాధ్యాయుడు బుద్దయ్య, స్థానికులు ఉన్నారు.

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-వింజమూరు: స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం మండల సిఐటియు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఆశాలు భవన కార్మికులు అంగన్ వాడీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు భవిష్యత్ కార్యాచరణ గురించి అందరికీ వివరించారు. అనంతరం కార్మికులందరూ వారి సమస్యలపై సలహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా ఎం భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్‌గా జి.తిరుమలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు 11మందితో సభ్యులను ఎన్నుకున్నారు.

పాఠ్యపుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల విద్యాశాఖాదికారి తోట.శ్రీనివాసులు చేతుల మీదుగా, సెకండ్ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపల్లిలో విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి తోట. శ్రీనివాసులు రెండవ సెమిస్టర్ పుస్తకాలను విద్యార్థులకు అందజేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అందజేస్తున్న పుస్తకాలను అందజేశారు. విద్యార్థులకు పరీక్షల అసెస్మెంట్ బుక్లెట్స్, ఉపాధ్యాయులకు లెసన్ ప్లాన్ టీచర్స్ హ్యాండ్ బుక్, మొదలగు అకాడమిక్ పరమైన మార్పులను విద్యా విధానంతో అనుసంధానం చేసుకోవాలని తెలిపారు., కార్యక్రమంలో హెచ్‌ఎం చల్లా. వెంకటేశ్వర్లు, స్టాఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కలిగిరి :ఆంధ్రప్రదేశ్ నాన్ గేజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వింజమూరు తాలూకా పరిధిలో ఉన్న కలిగిరి, వింజమూరు, కొండాపురం మండలాల్లో అధ్యక్షులు వెలుగోటి మధు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నీ శాఖల గవర్నమెంట్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్యవర్గం జనరల్ సెక్రటరీ నరసయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం 69వ ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడలు పోటీలను జెడ్‌పిపిహెచ్ఎస్ స్కూల్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, బాలుర పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు నీరజ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల టిడిపి నాయకుడు మాలేపాటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సుధీర్ బాబు, మండల విద్యాశాఖ అధికారి జయమ్మ పాల్గొని వారు మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ రవి, క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అందుబాటులో సిమెంట్, సామగ్రి

ప్రజాశక్తి-కోవూరు: గృహ నిర్మాణాలు చేసుకునే లబ్ధిదారులకు సిమెంట్‌తో పాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన అన్ని సామగ్రి సమృద్ధిగా అందుబాటులో ఉందని ఆ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. మంగళ వారం ఆయన కోవూరులోని గృహ నిర్మాణ డీఈ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రెండు ప్రధాన పథకాల కింద నిర్మాణాలు కొనసాగుతున్నాయని, మొత్తం 97 వేల ఇళ్లలో ఇప్పటివరకు 30 వేల ఇళ్లు పూర్తి చేశామని తెలిపారు. లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎస్సీ, బీసీ వర్గాల



లబ్ధిదారులకు రూ.50వేలు ఎస్టీ వర్గాలకు రూ.75వేలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. మొత్తం 31,650 ఇళ్లకు ఈ అదనపు సహాయం కింద నిధులు కేటాయించారని చెప్పారు. మార్చి నాటికి మిగిలిన నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులు కృషి చేయాలని సూచించారు. దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నామని, వాటిలో జిల్లాలో 21 వేల ఇళ్లు పూర్తయి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారుల్లో అవగాహన పెంచే బాధ్యత గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ సిబ్బందిని, డీఈలు, ఏఈలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తగిన చొరవ తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన గృహ నిర్మాణ శాఖ గోదామును పరిశీలించి సిమెంట్, కిటికీలు, ఇతర సామగ్రి నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆ శాఖ ఇన్‌ఛార్జ్ డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: వాల్మీకీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వారిని ఎస్‌టిలుగా గుర్తించేందుకు వారి సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్తామని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నెల్లూరు కలెక్టరేట్ తిక్కన భవనంలో వాల్మీకి జయంతి కార్యక్రమాని జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



మాట్లాడుతున్న చెంచలబాబు యాదవ్

ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమని యువ నాయకులు నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాల్మీకి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. బలహీన వర్గాల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లాలో బీసీ భవన్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తారని అలాగే వాల్మీకి భవన నిర్మాణానికి కృషి చేస్తానని రాష్ట్రంలో వాల్మీకులందరినీ ఎస్‌టిలుగా గుర్తించేటందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బలహీన వర్గాల నాయకులు దేవరాల సుబ్రహ్మణ్యం, పి.ఎల్.రావు, పద్మజా యాదవ్, అన్ని కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

9 అజెండాలకు ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన, కమిషనర్ డి.బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 9 అజెండాలను ప్రవేశపెట్టగా కౌన్సిలర్లు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. వైసిపి కౌన్సిలర్లు వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలిపారు. అనంతరం కమిషనర్ బాలకృష్ణ మాట్లాడుతూ వార్డుల



విభజన పొరపాట్లను సరిదిద్దుతామన్నారు. ముంబై జాతీయ రహదారిపై త్వరలోనే సర్వీస్ రోడ్డును ప్రారంభించి రెండు నెలలలో పూర్తి చేస్తామన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యాపారస్తులు కాలువపై తాత్కాలిక ఏర్పాట్లను మాత్రమే చేసుకోవాలన్నారు. కాలువపై శ్లాబ్ లాంటివి నిర్మిస్తే వెంటనే తొలగిస్తామన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని అందుకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో వైస్ ఛైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పటాన్ నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు మల్లారెడ్డి, యానాద్ రెడ్డి, లక్ష్మీకా ంతమ్మ, అనంతమ్మ, ప్రమీలమ్మ, పలువురు పాల్గొన్నారు.

వైద్యం కోసం వెళితే.. నగదు మాయం

ప్రజాశక్తి-నెల్లూరు: అనారోగ్యంతో వైద్య చికిత్సల నిమిత్తం ప్రయివేట్ వైద్యశాలకు వెళ్తే విజయమహల్ గేటు సమీపంలోని జికె స్పెషాలిటీ వైద్యశాలలో శైలజా అనే మహిళకు సంబంధించిన 12 సవర్ల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిం చుకొని పారిపోయారు. వైద్యశాలలోని సిసి కెమోరాల్లో బంగారు అభరాణాలు దొంగతం చేసిన నిందితుడికి సంబంధించిన చిత్రాలు రికార్డు అయినట్లు పోలీసులు గుర్తించి ఆ దిశగా దర్యాప్తు ప్రారంభించారు. శైలజా అనే మహిళ గాల్‌బ్లాడర్‌లో రాళ్లు ఉండటం వల్ల వాటిని తొలగించేందుకు అవస రమైన చికిత్సలు నిర్వహిం చుకొనేందుకు వైద్యశాలలో చేరడంతో సోమవారం శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆపరేషన్ పూర్తి అయిన తరువాత వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని డాక్టర్లు సూచన చేయడంతో వైద్యశాలలోనే ఉండగా రాత్రి నిద్రిస్తున్న సమయంలో తెలవారు జాము ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు తమ గదిలోకి వచ్చి తలక్రింద పెట్టుకొని ఉన్న బ్యాగును తీసుకొని వైద్యశాల క్రిందికి వచ్చి బంగారు ఆబరణాలు తీసుకొని బ్యాగును వదిలి వెళ్ళినట్లు బాధితురాలి కుటుంబ సభ్యులు, వైద్యశాల సిబ్బంది గుర్తించారు. పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయడంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

స్వచ్ఛ అవార్డు అందజేత

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ వర్కర్ టి. పద్మావతికి "స్వచ్ఛ వారియర్ అవార్డు" లభించింది."స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం" లో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహిం చిన "స్వర్ణ ఆంధ్ర అవార్డుల కార్యక్రమం" విజయవాడలోని తుమ్మపల్లి కళాక్షేత్రం నందు వేదికగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి విభాగాల్లో విశిష్టమైన సేవలను అందించిన వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు,రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎం.డి. మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ పురస్కారాన్ని కార్మికురాలు పద్మావతికి అందజేశారు. పరిశుభ్రత రంగంలో కషి చేసి, సమాజానికి ఆదర్శంగా నిలిచిన టి. పద్మావతికి అవార్డు లభించడం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కు ఎంతో గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా అధికారులు మరియు సహచరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

మెనూను సక్రమంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని ఎంఇఒ2 వై. చెంచు లక్ష్మమ్మ సూచించారు. మంగళవారం పట్టణంలోని పెళ్లకూరు కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె, మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ప్రతిరోజూ ప్రత్యేక మెనూను రూపొందించిందని, దానిని కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ఏజెన్సీ లదేనని స్పష్టం చేశారు.

ప్రధాన న్యాయమూర్తి పై దాడికి ఖండన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి పై, దాడి సంఘటనను ఖండిస్తున్నామని, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ అన్నారు. సంతపేటలోని సిపిఐ కార్యాల యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడికి పాల్పడిన అడ్వకేట్‌ని దేశ బహిష్కరణ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు షాజహాన్, మహిళా సంఘం నాయకురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అనుబంధ సంఘాలతో వర్క్‌షాప్.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్::నెల్లూరులోని రాంజీ నగర్ వైసిపి సిటీ కార్యాలయంలో ఆ పార్టీ నగర నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులతో ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా అనుబంధ సంఘాల అధ్యక్షులు డివిజన్ ఇన్చార్జిలను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ స్థాయిలో వైఎస్ఆర్‌సిపి నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారికి సూచించారు. పార్టీ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఉత్సాహంగా ఉన్న వారిని ఎంపిక చేసి పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని వారిని కోరారు.

బాల్య మిత్రునికి చేయూత

ప్రజాశక్తి-కావలి:జాగో సేవా సంస్థ అధ్యక్షులు షేక్.జమీర్ ఆధ్వర్యంలో జమీర్ బాల్యమిత్రుడు దర్జీ వృత్తిని జీవనోపాధిగా జీవనం సాగిస్తున్న ఎన్.శివ కిడ్నీ జబ్బుతో అనారోగ్యంతో బాధ పడుచు, ఇంటివద్ద విశ్రాంతి తీసుకొంటూ ఎన్నో కష్టాలు పడుతున్న సేవ దృక్పథంలో మంగళవారం వారి గృహమునకు, వెళ్లి,



పరామర్శించి, కుటుంబంకు, బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదాంతో జాగో సంస్థ జమీర్ టైలరింగ్ చేస్తూ, తద్వారా వచ్చే కొద్దిపాటి ఆదాయంతో కుటుంబంను పోషించుకుంటున్న సందర్భంలో బాల్యమిత్రుడు అనారోగ్యంతో ఎంతో క్లిష్టపరిస్థితిలో ఉన్నందున ఆయనకు సహాయం చేశామన్నారు. కార్యక్రమంలో రత్నమ్మ్ ప్రసాద్ రావు, ఎన్.రమేష్, పాల్గొన్నారు.

వేలాడుతున్న కరెంటుతీగలు పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్: గుడ్లూరు మండలంలోని పరకొండపాడు గ్రామంలో వేలాడుతున్న కరెంటు తీగలు పొంచి ఉన్న ప్రమాదం అనే ప్రజాశక్తి కథనంపై .కందుకూరు కరెంటు ఏడి విజయ్ స్పందించారు. వెంటనే పారకొండపాడు గ్రామానికి కరెంటు స్తంభాన్ని పంపించి మూడు స్తంభాలు ఉండాల్సిన చోట రెండు స్తంభాలు మాత్రమే ఉన్నాయని మూడో స్తంభాన్ని ఏర్పాటు చేశారు. కొండారెడ్డి పాలెం రోడ్డు వైపున చెట్లకు కట్టిన కరెంట్ మెయిన్ వైర్లను స్తంభాల కు చేర్చి మెయిన్ వైర్లను లాగే బిగించడం జరిగింది. ఏడి విజయ్ గారికి ఎన్నో సంవత్సరాల నుంచి ఎంతోమంది అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని. సమస్యను ప్రజాశక్తి కథనంలో చూసిన వెంటనే స్పందించినందుకు ఆయనకు కతజ్ఞతలు తెలిపారు.